సుధ

వి. సరస్వతిగారు

శంకరుని అన్న పేరు రాజగోపాలము. వీరు కృష్ణశాస్త్రి తనయులు. వీరి అక్క జానకి రామారావును వివాహమాడెను. రామారావు ఇంగ్లీషు చదువుకున్నవాడేగాని స్వతంత్ర అభిప్రాయములు లేనివాడు. లోకులేమనుకుందురో అను భయము మెండు. చాలపిరికి. ఇతని సోదరి సుధ. పదునెనిమిదేండ్ల విధవ. ఆమె చంద్రబింబమును బోలు ముఖమును, ఎఱ్ఱటిచిగుళ్లను బోలు పెదవులను విశాలమగు నేత్రములను పిరుదులపైబడు వెడల్పు జడయును గలిగి యువకుల చిత్తము నాకర్షించుచుండెను. రాజగోపాలము తండ్రి కృష్ణశాస్త్రి, సనాతనధర్మము నుద్ధరించుటకొరకే యీశ్వరుడు తన్ను సృష్టించెననుకొనువాడు. జానకి తండ్రియొక్క అహంభావము, తల్లియొక్క సోమరితనమును బోలెను, ఇంటిపనులు జేయుటయు, అన్నపిల్లల పోషించుటయు సుధ పనియైయుండ, సుధయందు తప్పులు కనిపెట్టుటయు, ఇరుగుపొరుగిండ్లకేగి వృధాకాలక్షేపము చేయుటయు, పెనిమిటిని చీవాట్లుపెట్టుటయు జానకి పనియైయుండెను. భార్య వాక్బాణముల నుండి తన్నుదా రక్షించుకొనలేని రామారావు చెల్లెలి నేమి రక్షింపగలడు?

ఒకనాటి ఉదయమున ఇరువదినాలుగు సంవత్సరముల ప్రాయముగల సుందరాకారుడగు యువకుడొకడు ట్రంకు నొకచేతబట్టుకొని మరియొక చేతితో రామారావు ఇంటి తలుపును దట్టెను. జానకి గబగబ వచ్చి తలుపుదీసి "రాజగోపాలమా, నీవా! ఎవరో అనుకుంటిని. ఇన్నిదినములకు నీకు అక్కయింటికి దారితెలిసెనా?" అనెను. అందులకాతడు "లేదక్కయ్యా, ఇన్నిదినములు నాకు సెలవెక్కడిది. మొన్ననేకదా నా కాలేజీ మూసినది" అని అనుచు, లోపల ప్రవేశించి పెట్టెను క్రిందపెట్టి అక్కబిడ్డలను ఎత్తి ముద్దాడెను. జేబునుండి తాను దెచ్చిన మిఠాయిపొట్లములు వారిచేత బెట్టగా వారు అవి ఎత్తుకొని వంటఇంటికి బోయి సుధతో "అత్తయ్యా, మామ, అప్పచ్చి తెచ్చినాడే మామా" అని చూపించిరి. సుధకు మగవారి ఎదుటపోవనుజయు అలవాటును లేనందున వంటఇంటియందే యుండెను. జానకి తన పుట్టింటివారి సమాచారమంతయు విచారించిన తర్వాత "రాజా, నాకు మరదలెప్పుడు వచ్చునురా?" మొన్నగూడా మామ జాబు వ్రాసినాడు. తన కూతురికి ఈడు మించుచున్నదనియు వైశాఖమాసములో ఎట్లయినను చేయవలయుననియు వ్రాసినాడు. నీవేమో జవాబుచెప్పవు మరి ఏలాగురా?" అనెను. రాజము నవ్వుచు "వివాహమునకేమి, ఎప్పుడు దలచిన అప్పుడే జరుగును. నీ మరదలిని నీవు మెచ్చిన జాలునో? నేను మెచ్చవలదా?" అనెను. అందుకు జానకి "మెచ్చుటకేమి? నీవు ఇంగ్లీషు చదివినప్పుడే, మా మాట విననని మాకు తెలియును. ఆ పిల్ల కేమి లోటు?" రాజము మాట మరపింపనెంచి "అక్కా, నాకు ఆకలి వేయుచున్నది. వంట అయినదా?" అని అడుగ జానకి వంటఇంటిలోని కేగెను. ఆమెయే తన స్వహస్తములతో తమ్మునికి వడ్డించి తాంబూలాదులొసంగి మరికొంతసేపు ముచ్చటలాడుచుండెను. మాటలు ముగిసిన పిదప రాజగోపాలము విశ్రమించుటకై మేడపై కేగెను. జానకి తన అలవాటుప్రకారము పొరుగింటికి పోనెంచెను. సుధకు మొగవారితో మాటలాడుటకు ఉత్తరువులేకపోయినను జానకి పొరుగింటికిపోవు అలవాటును ఆపుకొనజాలక సుధను రాజగోపాలమునకు కాఫీ ఫలహారము చేసి ఇవ్వమని చెప్పి తాను బయటపోయెను.

మూడు ఘంటలకు సరిగా సుధ, కాఫీ, ఉప్మా చేసి పళ్లెమొకచేతను లోటాను మరియొకచేతను తీసికొని మేడమీదికిపోయెను. ఓరవాకిలిగా మూసియుండు తలుపును కాలితో మెల్లగాద్రోసి గదిలోను ప్రవే

శింప అందు కుర్చీపైకూర్చొని చేత పుస్తకమును పట్టుకొని చదువుకొనుచుండిన సుందరాకారు డొకడు కండ్ల కగుపడెను. తలుపు తెరచిన శబ్దమువిని రాజము తలఎత్తిచూచెను. ఇరువురి చూపులు కలసినవి. వారి గుండెలు దడదడమని కొట్టుకొనెను. శరీరములు కంపించినవి. రాజము చేతనుండిన పుస్తకము క్రిందపడినది. సుధ చేతియందుండిన వాటిని యొక బల్లపైనుంచి కవాటముపైపు తిరిగెను. అప్పుడు,

రాజము—నీవేనా సుధవు?

సుధ—అవును. మీ కింకేమయిన కావలయునా?

రాజము—నీ విచట నేయుండినయెడల కావలసినవి అడుగవచ్చును. పనియున్నదా?

సుధ—పని యేమియును లేదు. పదినచూచిన తిట్టును. పోవలెను, అని చెప్పి నిలచుచుండెను.

రాజము—కూర్చొనగూడదా? ఇంగ్లీషువారు, స్త్రీలు నిలుచుచుండినయెడల పురుషులులేచి తమ స్థానముల వారికిత్తురు. మనవారిలోనో పురుషుల ఎదుట స్త్రీలు కూర్చొరాదను క్రూరాచారమున్నది.

సుధ—మీ తండ్రి పూర్వాచారపు మనిషిగదా, మీకు పూర్వాచారములన్న గిట్టలేదేమి?

రాజము—పూర్వాచారములను పేరిట జరిగెడి క్రూరాచారములను జూచి నేను సహించలేను. పూర్వాచారములైన కులాచారము లత్యజించవలయును. విదేశాచారములైనను సదాచారముల ననుష్టించవలయుననుట నా మతము. మరియువారిలో విధవలు తిరుగా వివాహము చేసుకొనగూడదని లేదు. నిర్బంధవైధవ్యమువంటి ఘోరాచారము మన దేశమునందేయున్నది. ఇంకెచ్చటను లేదు.

సుధ—(ఆశ్చర్యముతో) ఇవన్నియు మీ కెట్లు తెలియును.

రాజము—(నవ్వుచు)ఇంగ్లీషుపుస్తకములు చదివినవారికి సంగతులన్నియు తెలియును.

సుధ—మొగవా రదృష్టవంతులు. మీ కెన్నియో సంగతులు తెలియవచ్చును.

రాజము—ఏమి ఆడువారుమాత్రము తెలసికొనగూడదా? చదివినఅన్నియు తెలియును. ఇంగ్లీషువారు చిన్నతనమున ఆడుబిడ్డలను మొగబిడ్డలను ఇంచుమించుగా సమానముగా పెంతురు. సమానముగానే చదివింతురు. వారిలో ఆడువాండ్రు ఉద్యోగముకూడా చేయుదురు. వయస్సువచ్చిన తర్వాతవరించి వివాహమాడుదురు.

చిన్నప్పటినుండిహద్దు అజ్ఞలలో మెలగినంట ఇల్లును ఇంటిపనియుతప్ప, మరొక్కటి ఎరుగక ఎప్పుడు స్త్రీలు చదువరాదనియు, పదినయెడ్డయు, మరియు ఊరివారందరివద్దయు వినుచుండిన సుధకు ఇంగ్లాండు స్వర్గతుల్యముగను అచటిస్త్రీలు దేవతాసమానులుగను తోచెను. వారిభాష బ్రహ్మవిద్యగాపెంచి రాజముతో "ఇంగ్లీషుచాల కష్టమగు విద్యకాబోలు అనెను.

రాజ—విద్యార్థి చురుకైన కష్టమైనదేదియు లేదు. సుధా!

నీవేల నేర్చుకొనగూడదు. నేను చెప్పెదను. నీకు చెప్పవలయునని నాకు చాలా ఇష్టముగానున్నది.

సుధ—పదినె తిట్టును.

రాజ—పదినె ప్రతిదినమును రెండుఘంటలకు బయటపోయి, నాలుగులోపలరాదు. ఇంతలోపల చెప్పెదను. చెప్పకోగూడదా? అని ప్రేమ పూరితనయనములతో ఆమెను జూచెను. సుధ అంగీకారమును చూపు మూనముతో అతనివంక జూచెను.

అది మొదలు ప్రతిదినమును సుధ రాజగోపాలమువద్ద ఇంగ్లీషు నేర్చుకొనుచుండెను. పాఠము అరగంటసేపు జరిగిన హెచ్చు. రాజము ప్రేమనుగూర్చి సుధతో చర్చించుచుండెను. ప్రేమయొక్క పవిత్రతయు, ఆనందము, స్వార్థత్యాగము మొదలగువాటిని గురించి ముచ్చటించుచుండెను. ప్రేమకొరకై అ[illegible]మానముల గోల్పోయినవారి కథ లనేకముల నుడివెను. ఒక్కొక్కప్పుడు వారి ముందు పిల్లలాడుకొనుచుండ,

464

వారు మాటాడకనే ఊరక కూర్చొనియుందురు. ప్రేమబీజములు మొలకలెత్తునపుడు ప్రియులకు సంభాషణ మావశ్యకమా? వారి మౌనమే వేయిభాషల మాట్లాడును. ఇట్లు ప్రతిదినమును జానకి వచ్చువరకు వారు ప్రేమసాగరమున మునిగి తేలుచుందురు. నాల్గు ఘంటలకు సరిగా సుధ ఇంటిపను లారంభించును. పను లెట్లు జరుగునో సుధకు తెలియనే తెలియదు. ఆమె రాజము మాట్లాడిన యొక్కొక్క మాటలను, మరల మరల పాఠకునివలనే వల్లెవేయుచుండెను. జానకి ఇంటియందుండునపుడామె రాజమెదుట కూడరాదు. రాత్రి యంతయు రాజమును గురించియే కలలుకనును. భక్తుడు సంసారమునందుండియు ఏ విషయములను తన మనస్సునకు దగులనీయక ఎల్లప్పుడును విష్ణుస్మరణమే చేయుచు వేరు ప్రపంచకమున ఎట్లు మెలగునో అట్లే సుధ రాజగోపాల స్మరణచేయుచు ప్రేమప్రపంచమున మునిగియుండెను. ఈరీతిగా మూడువాసములు గడచినవి. రాజమునకు సెలవులు ముగియవచ్చెను. ఇంక రెండు రోజులలో ఊరికి బోవలయును. ఈవలకు భవిష్యత్తును గురించి వారెవరును యోచింపలేదు. నాటిదినపు పాఠము కొంచెముగూడ జరుగలేదు. రాజము పుస్తకమును మూసి సుధా, నీకొక విచారకరమగు సంగతి చెప్పవలయును" అనెను.

సుధ—(అదరిపడి) ఏమి?

రాజ—నేను రేపటిదినము మద్రాసునకు బోవలయును.

సుధ—(ఆశ్చర్యములో) ఎందుకు.

రాజ—వెల్లిదాసా, నాకు కాలేజీ తెరువబడును. కాబట్టి బోవలయును."

సుధ కన్నులనిండ నీరు నిండెను. కాలువలుగా ప్రవహింపజొచ్చెను. రాజము కంటియందుగూడ నీరు తొణకుచుండెను. ఈవరకు వారు తమ కొండురులయందు పొంగి పొరలు ప్రేమప్రవాహమునుగూర్చి మాటలాడుకొనలేదు.

రాజ—సుధా, నీకు నాపై ఇంతప్రేమయున్నదని ఎంచలేదు సుమా?

సుధ వెక్కి వెక్కి ఏడ్వ నారంభించెను. అప్పుడు రాజము సుధను సమీపించి ఆమె భుజముపై చేయివైచి, మరియొక చేతితో నామె కన్నీటిని తుడిచెను. ఆమె తన శిరమును అతని భుజముపైచేర్చి యొక నిట్టూర్పు విడిచెను.......

* * * *

మద్రాసునకు బోవు దారియంతయు సుధను గురించే రాజగోపాల మాలోచించుకొనుచుండెను. ఎవ రెన్ని చెప్పినను అన్నిటిని తిరస్కరించి సుధను వివాహమాడ నిశ్చయించెను. తండ్రిని సమ్మతింపచేయుట కుండేటికొమ్ము సాధించుటయే. ఇక అతడు ధనసహాయము చేయునా? కావున ఈ సంవత్సరపు చదువు ముగిసినపిదప ఎచ్చటనైన నొక యుద్యోగమునజేరి సుధాగ్రహణ మొనర్ప నిశ్చయించుకొనెను.

ఇక సుధయో జీవన్మృతవలె దినములు గడపుచుండెను. పగలంతయు పనులయందు మునిగియుండియు రాజగోపాలస్మరణము మఱచుటలేదు. రాత్రియందు ఆమె తలగడయంతయు కన్నీటిచే దడియుచుండెను. తన దుఃఖానలమునంతయు హృదయమునం దిమిడ్చి రాత్రులయందు కన్నీటిద్వారా వెలికి విడచుచుండెను. ఆమె దుఃఖ మెవరితో చెప్పుకొనగలదు? ఓదార్చువారెవరు? ఆమె నానాటికి కృష్ణపక్ష చంద్రునివలెనే క్షీణించుచుండెను. అన్నము తినుటలేదు. చిక్కి శల్యమై పడకవిడచి లేచుటకైన శక్తిలేదు. జానకి పని చేయవలెయునని దొంగరోగములు తెచ్చుకొనుచున్నదని చీవాట్లు పెట్ట నారంభించెను. రామారావు మనసు వినక ఒక వైద్యుని తీసుకొనివచ్చెను. అతడామెనాడిని పరీక్షించి మందిచ్చెదనని చెప్పి రామారావును కూడా రమ్మని సైగచేసిపోయెను. రామారావు అతనితో కూడాపోయి మరికొంతసేపటికి 465 ఇంటికి వచ్చి ఎవ్వరితోడను మాటలాడక పడకగదిలోనికిపోయి తలుపుమూసికొని యొక్క ఘంటసేపుండెను.

తర్వాత బయటికి వచ్చినపుడు అతని ముఖము దుఃఖపూరితమై ధుమధుమ లాడుచుండినది. జానకి అతనిని చూచి 'ఏమి అలాగున్నారు, వైద్యుడు ఏమి చెప్పినాడు" అన్నది రామారావు మెల్లగా జానకి చెవులో ఏమో చెప్పగా జానకి "ఆ, ఆ, అట్లనా, దొంగముండ ఎక్కడనుండి తెచ్చుకొన్నది."

రామారావు—ఇంకెవరుంటారు నీతమ్ముడు వెధవేఅయివుంటాడు.

జానకి—వాని నెందుకంటారు. ఇటువంటి పేరీపరకు వానికి లేదు. ఇదే వానిని చెడిపిఉంటుంది. మరి మొగవాడెటులున్నారేమి, ఆడగాడిదకేమి ఈదుర్బుద్ధి. భోగపుముండల నింట్లో నుంచుకొని ఎవరు కాపురము చేస్తారు.?"

సుధగర్భవతి అని తెలిసినది మొదలామె వేదనవర్ణనాతీతము. రాజమునకు ఉత్తరము వ్రాయ నెంచినది. కాని అతని విలాసము తెలియలేదు. మరియు ధైర్యము చాలలేదు. తన మూలకముగా అన్నను పడిన అనుమాట లామె హృదయమును వ్రక్కలు చేయుచుండెను. ఊరివా రందరింటికి వచ్చి సుధను చెప్పి పొడిచి మాట లనుచుండిరి. జానకియామె వూరికే నమెతెదునోటికి అటుకులు దొరికినట్లు ప్రొద్దస్తమానములు సుధను దూషించుచుండెను. సుధకు జీవితము దుర్భరముగా దోచెను. రాత్రులయందు నిద్రించుటయేలేదు. కొంత నేపేడ్చును. మరికొంతసే పీవిధముగా నాలోచించుకొనుచుండును. "ఏల ఈశ్వరుడు నన్ను సృష్టించెను? ఏల రాజమిచ్చటు రావలెను? ఏల ఇంతప్రేమ అతనియందు కలుగవలయును? ఏల స్త్రీగా పుట్టవలెను? అయ్యో ఇంకే దేశమునందైన పుట్టరాదా? భారతభూమి పుణ్యభూమి యందుకే? మహాపాపము చేసిన వారే ఈదేశమునందు, బ్రాహ్మణ స్త్రీగా విధవగా జన్మింతురు"అని యిట్లుపయోగము లేని యోచనల చేయుచుండెను.

ఒకదినము రామారావు రాజమునగోపాలమును చాలదూషించెను. జానకి బదులుకు సుధను అనరాని మాటలనెను. నాటిరాత్రి సుధ భుజింపలేదు. మరునాటి యుదయమున ఎచ్చటను కనుపింపలేదు. రామారావు ఇల్లంతయు వెదకెను, ఊరంతయు వెదకెను. వెదకి వెదకి వేసారి కాళ్లు తీపులుపుట్ట ఇంటికివచ్చి కుర్చీపై చతికిలబడెను. అతని కండ్లకు బల్లపై సుధాక్షరములతో వ్రాసిన కాగితమొకటి కనబడెను. దానిని ఆతురముతో విప్పిచూడ అందిట్లుండెను. "అన్నయ్యా, నేను మహాపాపిని, నేను చేసిన మహాపాపము నిష్కల్మషహృదయముతో పవిత్రమైనప్రేమతో ప్రేమించుటయే. ఈపాపివలన నీపురుకు బాధభరింపజాలరు. క్షమింపుము. ఈమహాపాపమునకు మరణమే ప్రాయశ్చిత్తము. నాకొరకై నీవు వెదుకవలదు. మన్నింపుము —సుధ"

రామారావు పెద్దపెట్టున రోదనము జేసెను. మరి రెండురోజులకు సుధ కళేబరమాయూరి చెరువునందు తేలుచుండెను.

రాజమున కీవార్త పిడుగువలెతగిలి ఊరూరు తిరుగుచుండెను. కొన్నిరోజుల కతని పోవడియే తెలియలేదు. ఎవరో అతడు హరిద్వారమున సన్యాసియై యుండెనని చెప్పిరి. వెనుక అతని సంగతి ఎవ్వరికి తెలియరాదాయెను.

అతని పిరికితనమంతయు ఎట్లుపోయెనో, రామారావు చాలా ధైర్యవంతుడయ్యెను. అతడు విధవా వివాహసంఘమున చేరి ఐదారు వివాహములు తన చేతిమీదుగా జరిపించెను.

శ్రీముఖసంవత్సరాది

కర్లపాలెపు లక్ష్మీనరసింహారావు గారు

వలయునను సస్య సంపదగలుగు సుతుల
కీధనాభావకాటక బాధలేల?
దయను శ్రీముఖనిత్య సందర్శనంబు
వలిలజేయుము! శ్రీముఖ వత్సరంబ